నాడు చెరువులు తాంబాళాలు
నేడు చెరువులు గంగాళాలు
నాడు నోళ్లు తెరిచిన బీళ్లు
నేడు పచ్చని పొలాలతో పరవళ్లు
నాడు గుక్కెడు నీటి కోసం అల్లాడిన జనాలు
నేడు గోదావరితో తాగునీటి సందళ్లు
నాడు నల్లగొండ ఫ్లోరైడ్‌తో అంగవికలురు
నేడు స్వచ్ఛమైన జలముతో ఆరోగ్య దివ్యాంగులు

-నమిలకొండ నాగేశ్వరరావు

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• అధ్వానంగా పుస్తక నిలయం



బాగుపడాలని కోరుకునేవాడికి అక్షరాన్ని మించిన ఆత్మబంధువు మరెవరూ ఉండరు. వ్యక్తి సమగ్ర వికాసాన్ని లక్ష్యిస్తూ మండలాలూ జిల్లా కేంద్రాల్లో గ్రంథాలయాల ఏర్పాటు జరుగుతుంది. అయితే గత పాలకులు వీటి విషయంలోనూ నిర్లక్ష్య వైఖరినే చూపించారు. అంతంత మాత్రం వసతులు, అరకొర పుస్తకాలతో పాడుబడ్డ భవంతుల్లో ఇవి ప్రాభవాన్ని కోల్పోయాయి. చిత్రంలో కనిపిస్తున్నది ఒకప్పటి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయం!

• అద్భుతంగా అక్షర సౌధం




స్వరాష్ట్రంగా తెలంగాణ స్వర్ణయుగాన్ని చవిచూస్తున్నది. అక్షరాన్ని ప్రేమించే వ్యక్తి ముఖ్యమంత్రిగా రావడంతో గ్రంథాలయాలకూ దశ తిరిగింది. రేకుల షెడ్లు, పెంకుటిండ్లలోని పుస్తకాలయాలు అధునాతన భవంతుల్లో చేరిపోయాయి. మహబూబాబాద్ గ్రంథాలయానికీ మహర్దశ పట్టింది. బీఆర్ఎస్ సర్కారు ఇక్కడ రూ. 2.90 కోట్లతో మూడంతస్తుల్లో పుస్తక సౌధాన్ని నిర్మించింది. దీంతో వేల పుస్తకాలు పాఠకులకు చేరువయ్యాయి. పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులయినా, పుస్తకాన్ని ప్రేమించే పెద్దవాళ్లయినా ఇప్పుడక్కడికి వెళ్లి నచ్చిన పుస్తకాన్ని హాయిగా చదువుకోవచ్చు.

# చిన్నా.. చేసింది సున్నా

## సింగిరెడ్డి హయాంలో సిరుల పంట • లక్ష ఎకరాలకు నీరు • కేసీఆర్ ప్రత్యేక చొరవతో ప్రగతి బాట

ఒకసారి కాదు.. రెండుసార్లు కాదు.. ఏకంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.. మంత్రిగా కూడా పనిచేశారు. అయినా నియోజకవర్గం అభివృద్ధి చెందలేదు. ఎమ్మెల్యే అసమర్థతకు నిలువుటద్దంలా నిలిచింది వనపర్తి. ఎమ్మెల్యే పదవిని రాజకీయ అవకాశంగా చూసుకున్నారే తప్ప.. గెలిపించిన ప్రజలకు ఏమీ చేయలేదు. వారి బాగోగులు పట్టించుకోలేదు. కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి చిన్నారెడ్డి పాలనలో వనపర్తి ప్రజలు విలవిలలాడి, వలవల ఏడ్చారు.

**కాంగ్రెస్ పాలనలో మోసపోయిన ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించారు. సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి జై కొట్టారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయలేదు. ముఖ్యమంత్రితో ఉన్న సాన్నిహిత్యంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెప్పించారు. వనపర్తిని వడివడిగా ప్రగతిబాట పట్టించారు. ఈ ఐదేండ్లలో వనపర్తి రూపురేఖలే మారిపోయాయి.**



వనపర్తి ఫైల్స్

వనపర్తి నుంచి కాంగ్రెస్ తరఫున జి.చిన్నారెడ్డి 1989, 99, 2004, 2014 ఎన్నికల్లో గెలిచారు. మంత్రిగా కూడా పనిచేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఇది ఆయనకు మంచి అవకాశం. కానీ, ఈ అవకాశాన్ని ఆయన ప్రజల బాగు కోసం ఉపయోగించుకోలేదు. ఆయన నిర్లక్ష్యం ఫలితంగానే అభివృద్ధికి నోచుకోలేదు. 2014 ఎన్నికల్లో వనపర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వల్ప తేడాతో ఓడిపోయారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేసిన నిరంజన్‌రెడ్డిని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా సీఎం కేసీఆర్ నియమించారు. సీఎంతో కలిసి పని చేసేందుకు వచ్చిన ఈ అవకాశాన్ని నిరంజన్ రెడ్డి రాష్ట్రాభివృద్ధితో పాటు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగించుకున్నారు.



### లక్ష ఎకరాలకు సాగునీరు

**వనపర్తి** కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. కేఎల్ఐ, భీమా ద్వారా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. పండించిన పంటను రైతులు అమ్ముకునేందుకు వీలుగా రూ.44 కోట్లతో వ్యవసాయ మార్కెట్ యార్డును నిర్మించింది. వనపర్తికి ఐటీ ఇండస్ట్రీని తీసుకురావాలనే లక్ష్యంతో ఐటీ టవర్‌ను కూడా నిర్మిస్తున్నది. రూ.62 కోట్ల వ్యయంతో సమీకృత కలెక్టరేట్ భవనం, రూ.25 కోట్లతో జిల్లా పోలీస్ కార్యాలయాన్ని నిర్మించింది. రూ.184 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను నిర్మించింది. 400 పడకల ప్రభుత్వ దవాఖానను తీసుకువచ్చి ప్రజలకు సర్కారు వైద్యాన్ని చేరువ చేసింది. వనపర్తి పట్టణంతో పాటు అన్ని గ్రామాల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులను కేటాయించింది. ప్రధాన పట్టణాలను మున్సిపాలిటీలుగా మార్చింది. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచింది. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నది.

"వనపర్తి నియోజకవర్గానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించి గత ఎన్నికల్లో ప్రజలు నిరంజన్ రెడ్డికి భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారు. ఆయన పనితనాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్ వ్యవసాయ శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. మంత్రిగా నిరంజన్‌రెడ్డి ఐదేండ్లలోనే వనపర్తి రూపురేఖలు మార్చేశారు. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారు. చేసిన అభివృద్ధి పనులను ప్రజల ముందుంచి ప్రజాతీర్పు కోరుతూ ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.

### కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి

- రూ.16 కోట్లు మదర్ అండ్ చైల్డ్ కేర్ సెంటర్
- రూ.45 కోట్లు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల
- 3,400 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం
- రూ.16 కోట్లు క్రిటికల్ కేర్ యూనిట్
- **రూ.73 కోట్లతో బైపాస్ రోడ్ల నిర్మాణం**
- రూ.12 కోట్లు నల్ల చెరువు పునరుద్ధరణ
- రూ.3.60 కోట్లు తెలంగాణ డ్రగ్ స్టోర్
- జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల
- రూ.7 కోట్లతో పీజీ కళాశాల అభివృద్ధి
- రూ.31.50 కోట్లతో మత్స్య కళాశాల
- **రూ.4.80 కోట్లతో షాదీఖానలు**

ఫన్‌టాస్టిక్

# డీకేనా.. మజాకా!

'మీ డీకే శివకుమార్‌ను చూస్తుంటే అమితాబ్ గుర్తుకు వస్తున్నాడు'

**'వావ్ డీకేను నువ్వూ గుర్తించినందుకు థాంక్స్. కర్ణాటకలో దుమ్ము దులిపాడు అని తెలంగాణకు పంపారు. అతనిలో బిగ్ బి ని రాహుల్ గుర్తించారు. ఇప్పుడు నువ్వూ...'**

'అవును, ఒక్కరోజు ప్రచారంలోనే అతనిలోని అమితాబ్ కనిపించాడు.'

**'ఏంటీ ప్రచారంలోనే తూగడం చూసి కొంపదీసి షరాబీలో అమితాబ్ కనిపించాడా ఏమిటి?'**

'కాదు షోలేలో అమితాబ్ కనిపించాడు.'

**'బాగా గుర్తు చేశావు. షోలేలో అమితాబ్ ధర్మేంద్ర మంచి స్నేహితులు. 'తెలంగాణలో పొట్టయ్య, శివకుమార్‌ల స్నేహం చూసి షోలే అమితాబ్ గుర్తుకు వచ్చాడా?'**

'కాదు .. ధర్మేంద్రకు హేమమాలినిని ఇచ్చి పెళ్లి చేయమని పెద్ద మనిషిగా మాట్లాడేందుకు అమితాబ్ వెళ్తాడు గుర్తుందా? ఆ మాటల్లో ధర్మేంద్రకున్న గొప్ప అవలక్షణాలు అన్నీ చెప్పేస్తాడు. అయినా మంచోడు, అమ్మాయిని ఇచ్చి పెళ్లి చేయమని సిన్సియర్ గా చెబుతాడు.'

**'అయితే, అమితాబ్ చెప్పిన దానికీ శివకుమార్‌కీ సంబంధం ఏమిటి?'**

'మేం కర్ణాటకలో ఐదు గంటల పాటు విద్యుత్ ఇస్తున్నాం అని 24 గంటల పాటు విద్యుత్ ఇస్తున్న తెలంగాణలో ప్రచారం చేయడం అంటే షోలే స్ఫూర్తి అనుకుంటా. అనువాదం నచ్చక మధ్యలోనే ఆపేశాడు కానీ పెన్షన్, రైతు బంధు...ఇలా అన్నింటిలో తెలంగాణ కన్నా కర్ణాటక చాలా వెనుకబడి ఉంది.



**'అలా ఎందుకు చేశాడంటావ్?'**

'కర్ణాటకలో సీఎం పీఠంపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఎంతో ఖర్చు చేసి గెలిస్తే సిద్దరామయ్యను సీఎంను చేసి ఉప ముఖ్యమంత్రి అంటే కోపం రాదా? అసలే ఉప ముఖ్యమంత్రి అంటే ఆరో వేలులాంటిది అని ఉమ్మడి రాష్ట్రంలో అదే కాంగ్రెస్ నాయకులు ఎకసెక్కాలు ఆడారు. తనతో ఖర్చు పెట్టించి తనను ఆరో వేలులా చూస్తే ప్రతీకారం తీర్చుకోవాలనిపించదా?'

**'అవును, ఇంతకూ శివకుమార్ తెలంగాణకు వచ్చింది కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రచారం చేయడానికా? వ్యతిరేకంగా ప్రచారం చేయడానికా?'**

'అనుమానం ఎందుకు తెలంగాణలో అడుగుపెట్టక ముందే, ఆయన కాంగ్రెస్ పై ప్రతీకారం తీర్చుకునే వ్యూహాలు పన్నారు.'

**'ఎలా?'**

'పార్టీని విలీనం చేసేందుకు బెంగళూరు వెళ్లి షర్మిల శివకుమార్‌ను కలిశారు. సోనియాను కలిశారు. కాంగ్రెస్ అంటే ఢిల్లీ పెత్తనం అనే విమర్శను తుడిపేసి, తెలంగాణ కాంగ్రెస్ అంటే కర్ణాటక పెత్తనం అనే ముద్రకు అంతా రెడీ చేశారు.

**'అవును, రాజన్న బిడ్డకు కాంగ్రెస్ చేయి ఇచ్చింది... ఇది తప్పు కదా?'**

'తప్పే, అలా చేసి శివకుమార్ కాంగ్రెస్ పై ప్రతీకారం తీర్చుకుంటున్నారు. శివకుమార్‌ను చూడగానే తెలంగాణ ప్రజలకు కర్ణాటక రైతుల దుస్థితి గుర్తుకు వస్తుంది. ఎక్కడ మరిచిపోతారో అని శివకుమార్ వెళ్లిన చోటల్లా కర్ణాటకలో మేం ఐదు గంటల పాటు విద్యుత్ ఇస్తున్నామని కూడా చెబుతున్నారు.'

బ్రేకింగ్ న్యూస్... శివకుమార్‌తో తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం చేయించాలి అని డిమాండ్.

**'డిమాండ్ ఎవరి నుంచి కాంగ్రెస్ నుంచేనా?'**

'కాదు బీఆర్ఎస్ నుంచి...'

■ మురళి

స్వశక్తి

# ఆలోచన మీది.. ఆచరణ సర్కారుది

## మహిళా సంఘాలకు ప్రభుత్వ వెన్నుదన్ను

ఆలోచన ఉండాలే కానీ.. ఆచరణలో సాయం చేసేందుకు 'మేమున్నామంటూ' ముందుకొస్తున్నది తెలంగాణ ప్రభుత్వం. వీ హబ్ ద్వారా ఎందరో మహిళామణులను ఆంత్రప్రెన్యూర్లను చేసిన కేసీఆర్ సర్కారు.. వంటింటికే పరిమితమైన ఎంతోమంది మహిళలను బిజినెస్ ఉమెన్‌లుగా మారుస్తున్నది.

**స్వయం సహాయక సంఘాల ద్వారా నైపుణ్య శిక్షణ ఇస్తూనే.. వ్యాపారం చేసుకునేందుకు కావాల్సిన ఆర్థిక సాయమూ చేస్తున్నది. ప్రభుత్వ సాయం అందుకొని ఉపాధి బాటపట్టిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడల్ పేట గ్రామానికి చెందిన కొమురవెల్లి రజిత తనతో పాటు మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు.**



స్వయం సహాయక సంఘం రజిత తలరాతను మార్చేసింది. సంఘం ద్వారా రుణాలు పొందిన ఆమె సొంత గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి దూసుకెళ్తున్నారు. శ్రీ భవానీ మహిళా పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్న రజిత ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించారు. స్త్రీనిధి ద్వారా రూ.లక్ష, మండల సమాఖ్య నుంచి రూ.40 వేల రుణం తీసుకుని నాలుగు యూనిట్లను ఏర్పాటు చేశారు. రాగి, గోధుమ, బియ్యం పిండి, పసుపుతో పాటు కారం పొడి తయారు చేసి విక్రయించి లాభాలు గడిస్తున్నారు. భవానీ మహిళా పొదుపు సంఘం నుంచి రూ.80 వేల రుణం తీసుకొని కిరాణాషాపు పెట్టి వ్యాపారాన్ని మరింత విస్తరించారు. సొంత పొలంలో రాగులు పండిస్తున్న ఆమె పరకాల, వరంగల్ నుంచి గోధుమలు, బియ్యం, పసుపు కొమ్ములను తక్కువ ధరకే బల్క్‌గా కొనుగోలు చేస్తున్నారు. త్వరలో ఫ్లిప్‌కార్ట్‌లోనూ తన ఉత్పత్తులను విక్రయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్ని ఖర్చులు పోను నెలకు రూ.15వేలకు పైగానే సంపాదిస్తున్నానని.. తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని రజిత చెబుతున్నారు.

ద లీడర్..

# ఉయ్యాలో.. ఉయ్యాలా.. ఊర్లకు ఊపిరి పోసేలా..

ఊరూరా ఉచిత వైద్య శిబిరాలు..

నిరుపేద ఇండ్లలో అక్షర వెలుగులు..

పల్లెలకు ప్రాణం పోస్తున్న 'చల్మెడ'

**పుట్టి పెరిగిన గడ్డ రుణం తీర్చుకోవాలని అందరూ అనుకుంటారు. తమ వంతుగా సేవచేయాలని ఆరాటపడుతుంటారు. అలాంటి వారిలో ముందు వరుసలో నిలుస్తారు చల్మెడ లక్ష్మీనరసింహారావు. వేములవాడ నియోజకవర్గంలో పల్లెపల్లెనా వైద్యులతో శిబిరాలు ఏర్పాటు చేసి, పేద ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారు. నిరుపేద కుటుంబాల్లో అక్షర వెలుగులు నింపుతున్నారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు మల్కపేట రిజర్వాయర్ కట్టపై శ్రీకోదండ రామస్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. తాను పుట్టి పెరిగిన ఊరు మల్కపేట గ్రామాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారు. ప్రజాసేవలో తరిస్తున్నారు చల్మెడ.**





చల్మెడ లక్ష్మీనరసింహారావు తండ్రి ఆనందరావు. టీడీపీ హయాంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు. ప్రజాసేవలో ముందున్నారు. ఇదే బాటను లక్ష్మీనరసింహారావు ఎంచుకున్నారు. ఒకసారి ఎమ్మెల్సీ, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూశారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

### మల్కపేటపై మమకారం..

చల్మెడ లక్ష్మీనరసింహారావు స్వగ్రామమైన మల్కపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారు. రూ.75లక్షలతో సీసీ రోడ్లు వేయించారు. రూ.10లక్షలతో స్వశక్తి భవనాన్ని నిర్మించారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో తన తల్లి జానకీదేవి జ్ఞాపకార్థం రూ.2కోట్లతో తన సొంత భూమిలో పాఠశాలను నిర్మించారు. మల్కపేట రిజర్వాయర్‌పై రూ.5కోట్లతో శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. బోయినపల్లి పాఠశాల కోసం 10గుంటల స్థలాన్ని ఇచ్చారు. ప్రజలకు శుద్ధ జలకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజాసేవలో ముందున్నారు.

### ఊరూరా ఉచిత వైద్య శిబిరాలు..

ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఊరూరా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. చల్మెడ దవాఖాన ద్వారా 262 వరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. 68 గ్రామాల్లో ఇంటింటా ఆరోగ్య సర్వే చేయించారు. అవసరమున్న వారికి కరీంనగర్‌లోని చల్మెడ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఎందరికో ఆర్థిక సాయం చేశారు.